**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 15.06.2018.**

# వృద్దమిత్ర ద్వారా వృద్దులక చేయూత నందిస్తున్న విజయవాడ పోలీస్ శాఖ

## ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన నివారణ దినోత్సవం సందర్భంగా వృద్ధులకు ఉచిత వైద్య పరీక్షలు మరియు వివిధ సమస్యలపై న్యాయ సలహాలు

పోలీస్ కమీషనర్ గారు విజయవాడ నగర పోలీస్ కమీషనర్గా భాద్యతలను చేపట్టినప్పటి నుండి పోలీసు సేవలు ప్రజలకు మరింత చేరువ చేసే విధంగా బాల్య మిత్ర, మహిళా మిత్ర, వృద్ధ మిత్ర అనే కార్యక్రమాలను ఏర్పాటు చేసి వాటిని విజయవంతంగా ముందుకు నడిపించడం జరుగుతోంది. పోలీసులు శాంతి భద్రత పరిరక్షణే కాకుండా ప్రజలకు ఎన్నో విధాలుగా సామాజిక, సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజలకు పోలీసులు మరింత దగ్గర అయ్యేందుకు కృషి చేయడం జరుగుతోంది. అంతే కాకుండా పోలీసులు, సమాజంలో కలిసిపోయి సమస్యలు తీవ్రమయ్యి పోలీసు స్టేషన్ దాకా వచ్చే వరకు వేచి చూడకుండా సమస్యలు మొగ్గ వశలోనే కనుకుని వాటిని సమాజంలో వివిధ వర్గాల వారి సహాయంతో వాటిని పరిష్కరించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం.

కొంత మంది కన్నబిడ్డలు వారి స్వార్ధ ప్రయోజనాల కోసం వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయడం కొంతమంది వారి యొక్క ఆలనా పాలనా చూసుకోకపోవడం వలన నగరంలో జరిగే దొంగతనాలు మరియు దోపిడీలు వృద్దులు ఉన్న ఇళ్ళలోనే ఎక్కువగా జరుగుతున్నాయి. అంతే కాకుండా వీరిని ఎక్కువమంది మోసం చేస్తూ వారి వద్ద నుండి విలువైన సంపదను మరియు ఆస్తులను కొల్లగొడుతున్నారు. వయోవృద్దులకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా వారు వారి బాధలను చెప్పుకోవడానికి సరైన ఆసరా ఉండటం లేదు. నగరంలో ఉన్న వృద్దులు ఎటువంటి ఇబ్బందులు పడకూడదనే ఒక మహోన్నతమైన ఉద్దేశంతో వృద్దులకు పోలీస్ శాఖ తరపు నుండి సహాయ సహకారం అందించాలనే దృఢ సంకల్పంతో ప్రతి పోలీస్ స్టేషన్లో వృద్దమిత్ర సెల్ ఏర్పాటు చేసి, వృద్దుల సమస్యలను పరిష్కరించడం జరుగుతోంది. వృద్దులలో మనోస్థైర్యాన్ని నింపి వారు ఎదురొంటున్న సామాజిక సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించేకునేలా పోలీస్ శాఖ కృషి చేసి, వృద్ధులకు పోలీసులు అండగా ఉన్నారనే ఒక భరోసాను అందించడం జరుగుతోంది.

ఈ మధ్య కాలంలో కన్నబిడ్డలు మరియు కుటుంబ సభ్యుల నిరాధరణకు గుర్రై, అత్యంత దయనీయ పరిస్థితుల్లో ఉన్న వృద్దుల గురించి అందిన సమాచారంతో వెంటనే స్పందించిన పోలీస్ శాఖ వారి వద్దకు పోలీసులు వెళ్ళిన సందర్భంలో నిస్సహాయ స్థితిలో ఉన్న వారి పరిస్థితి చూసి చలించడం జరిగింది. వెంటనే వారికి మేమున్నామనే ఆత్మస్థైర్యాన్ని అందించి వారికి కావలసిన ఏర్పాటు చేసి, స్వచ్ఛంద సంస్థలలో ఆశ్రయం కల్పించడం ద్వారా వారి బాగోగులను పర్యవేక్షించడం జరుగుతుంది. ఈ మధ్య గుణదలలో జరిగిన సంఘటన మరియు మాచవరంలో జరిగిన సంఘటనలే ఇందుకు తార్కాణం.

ఈ క్రమంలోనే కనీస మానవత్వం మరచి వృద్దులను ఆ పరిస్థితుల్లోకి తీసుకువచ్చిన వారిపై సీనియర్ సిటిజన్స్ సంక్షేమ చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి శాఖాపరంగా చర్యలు తీసుకోవడం జరిగింది. అలాగే ఆస్థి కోసం వేధింపులకు చేసే కన్నబిడ్డలు మరియు కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవడం జరిగింది.

అలాగే గత కొంత కాలంగా వృద్దుల కోసం వివిధ ఆర్గనైజేషన్ల సహకారంతో ఉచిత వైద్య శిభిరాలు నిర్వహించి మందుల పంపిణీ చేయడం, వారికి కావలసిన చట్టపరమైన న్యాయ సలహాలను అందించి అవగాహన కల్పించడం జరుగుతోంది. వివిధ సమస్యలతో పోలీస్‌స్టేషన్లను ఆశ్రయించే వృద్దులపట్ల వెంటనే స్పందించి, వారికి కావలసిన సహాయం అందించే కార్యక్రమం కొనసాగుతుంది. వృద్ధమిత్ర కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

*(మిగతాది 2వ పేజీలో....)*

**ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన నివారణ దినోత్సవం:**

ప్రపంచ వృద్ధుల వేధింపుల నివారణ అవగాహన దినాన్ని పురస్కరించుకుని ది.15.06.2018న పోలీస్ కమీషనర్ గారి ఆదేశాలపై విజయవాడ పోలీస్ శాఖ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఎప్లస్ కన్వేన్షన్ హాల్ నందు నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 1000 మంది వృద్ధులకు వివిధ హాస్పటల్స్ వారి సహకారంతో ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌ను నిర్వహించడం జరిగింది. పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన వాహనాల్లో ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిల్లో వృద్దులను తీసుకువచ్చి మెడికల్ క్యాంప్ నందు కంటి, దంత, కిడ్నీ, కీళ్ళకు, షుగర్, బీపీ, సంబందించిన జనరల్ చెకప్, గైనకాలజీ సమస్యలు మరియు వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగింది.

మొత్తం మెగా హెల్త్ క్యాంప్‌లో మొత్తం 19 కౌంటర్ల ఏర్పాటు చేయగా శింగరి హాస్పటల్ కౌంటర్ నందు 63 మంది, సంధ్య నేత్ర వైద్యశాల కౌంటర్ నందు 356 మంది, ఆంధ్రహాస్పటల్స్ కౌంటర్ నందు 725 మంది, లిబర్టీ హాస్పటల్ కౌంటర్ నందు 340 మంది, డా॥ పల్లెం పెద్దేశ్వరరావు హార్ట్ కేర్ సెంటర్ కౌంటర్ నందు150 మంది, ఎం.జె.నాయుడు హాస్పటల్ కౌంటర్ నందు 238 మంది, ఏపి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ కౌంటర్ నందు 28 మంది, ఎండోకేర్ హాస్పటల్ కౌంటర్ నందు 120 మంది మరియు రోహన్ డెంటల్ హాస్పటల్ కౌంటర్ నందు 34 మంది, అను హస్పటల్ కౌంటర్ నందు 115 మంది, లంకపల్లి ఫిజియోథెరపీ కౌంటర్ నందు 14 మంది మరియు విజయవాడ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ కౌంటర్ నందు 10 మంది వృద్దులు వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. వీటితో పాటు లయన్స్ క్లబ్ వారు 800 మందికి, రోటరీ క్లబ్ వారు 500 మందికి మరియు ఆంధ్రప్రదేశ్ మెడికల్ & సేల్స్ రిప్రజెంటేటివ్ వారు 500 మందికి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ ఉచిత వైద్య సేవలు ఈ రోజుకే పరిమితం కాకుండా ముందు కూడా కొనసాగేలా భరోసా కల్పించడం జరిగింది. అదే విధంగా బెజవాడ బార్ అసోషియేషన్ వారి తరుపునుండి 20 మంది వృద్దులకు వారికి సంబంధించిన వివిధ రకాల సమస్యలపై చట్టపరమైన న్యాయ సలహాలు అందించి వారికి అవగాహన కల్పించ జరిగింది. అదే విధంగా ఆంధ్ర బ్యాంక్ వారు 30 మందికి మరియు యాక్సిస్ బ్యాంక్ వారు 50 మందికి వృద్ధులకు ఆర్థిక లావాదేవీలపై సలహాలు ఇవ్వడం జరిగింది. అలాగే పోస్టల్ శాఖకు సంబంధించి వృద్దుల కొరకు వారు చేసే సేవవలు గురించి 50 మందికి వివరించి అవగాహన కలిగించడం జరిగింది.

కార్యక్రమానికి విచ్చేసిన భారీ నీటీపారుదల శాఖ మంత్రి వర్యులు శ్రీ దేవినేని ఉమా గారు మాట్లాడుతూ... విజయవాడ పోలీస్ కమీషనర్ గారి ఆధ్వర్యంలో శాంతి భద్రతల పరిరక్షణే కాకుండా వృద్ధుల సమస్యల పరిష్కారం కోసం వృద్ధమిత్రను ఏర్పాటు చేసి తద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం స్ఫూర్తినివ్వడం అభినందనీయమని, చరిత్రలో ఇది ఒక గొప్ప కార్యక్రమంగా ఆయన అభివర్ణించారు. ఇందులో వివిధ హాస్పటల్స్, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ శాఖలు, బార్ అసోషియేషన్, బ్యాంకులు కూడా భాగస్వాములు కావడం సంతోషించవలసిన విషయమన్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో ప్రభుత్వం కూడా వృద్దుల సమస్యల గురించి ఆలోచించి వృద్ధాప్య పించనుతో పాటు ఇతర సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందని, నిరాదరణకు గురైన వృద్దులకు అండగా నిలుస్తున్నామన్నారు.

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు మాట్లాడుతూ... వృద్ధుల వేధింపుల నివారణ అవగాహన దినాన్ని పురస్కరించుకుని విజయవాడ పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన వృద్ధమిత్ర కార్యక్రమం క్రింద సమాజంలో ఉన్న వృద్దులకు చేయూత నందించాలనే ఉద్దేశ్యంతో సీనియర్ సిటిజన్స్ ఫోరమ్‌తో కలసి మెడికల్ మరియు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రత్యేకించి వృద్దుల ఆరోగ్యం గురించి మరియు వారి హక్కుల గురించి అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విజయవాడ నగరంలో ఉన్న వివిధ హాస్పటల్స్, బార్ అసోషియేషన్, బ్యాంకర్స్ అసోసియేషన్‌లు, లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్, పోస్టల్ మరియు ప్రజలు, వివిధ రంగాలకు చెందిన వారు ముందుకు వచ్చి భాగస్వాములు కావడం వలన మంచి స్పందన మరియు మద్దతు వస్తుందన్నారు. ఒక వ్యక్తిగా కాకుండా అందరూ కలసి పని చేసి ఇటువంటి కార్యక్రమంలో బాగస్వాములు కావడం వలన ఆశించిన మంచి ఫలితాలు వస్తాయని పేర్కొంటూ కార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ ఆంధ్రప్రదేశ్ మరియు విజయవాడ నగర పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

*(మిగతాది 3వ పేజీలో....)*

అలాగే కార్యక్రమానికి విచ్చేసిన పలువురు ప్రముఖులు మాట్లాడుతూ.... సమాజంలో జన్మనిచ్చి, పెంచి, దిశానిర్దేశం చేసి మార్గదర్శకులుగా ఉన్న తల్లిదండ్రులను కాఠిన్యంతో వదిలివేయడం, నిర్లక్ష్యం చేయడం అత్యంత భాదాకరం, మానవ సమాజంలో అనాగరిక సంస్కృతికి సూచనగా పేర్కొన్నారు. మనం కూడా వారి వయస్సులోకి వస్తే, మన పిల్లలు కూడా అదే విధంగా ప్రవర్తిస్తారని ఒక క్షణం అవగాహనతో ఆలోచించాలని, అనేక కష్టనష్టాలు, సమస్యలను అధికమించి కన్నబిడ్డల శ్రేయస్సే ముఖ్యంగా భావించి దారి చూపించిన వారి విలువైన ఆలోచనలను, అనుభవాలను, మార్గదర్శకాలను గౌరవించి ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విలువ కట్టలేని వ్యక్తులుగా సమాజానికి లభించిన అమూల్యమైన ఆస్థిగా, తరాల వారధులుగా వారిని భావించి, వారి స్వీయానుభవాల నుండి భవిష్యత్ తరాలు తమ సమస్యలకు పరిష్కార మార్గాలను తీసుకోవాలన్నారు. వారు మన నుండి కోరుకునేది ఆస్థిపాస్తులు కాదు, కొంత ఆదరణ, ఆప్యాయ పలకరింపులు మాత్రమేనని, వృద్దులు మనకు భారం కాదు బాధ్యతగా భావాంచాలని గుర్తు చేశారు.

**<u>కార్యక్రమానికి వచ్చిన పలువురు వృద్దుల స్పందన :</u>**

⇨ **<u>ఫిట్టింగుల పేటకు చెందిన పాలబోతు పార్వతి (60 సం॥) :</u>** పిల్లలకు వివాహం చేసి పంపించాము. ప్రస్తుతం భర్త రిక్షా కార్మికుడు కాగా నేను ఇళ్ళలో పనులు చేస్తూ కాలం వెళ్ళదీస్తున్నాము. వెనుక ఎటువంటి ఆస్థిపాస్తులు లేవు. నడుమునొప్పి కారణంతో భాదపడుతున్న నాకు వైద్యం అందించి, ఉచితంగా మందులు పంపిణీ చేయడం సంతోషంగా ఉంది.

⇨ **<u>మంగళగిరికి చెందిన అంబటి సాంబశివరావు (65 సం॥) :</u>** ఇద్దరు పిల్లలకు వివాహాలు చేశాను. ప్రస్తుతం పిల్లల వద్దే ఉంటున్నాను. నరాలకు సంబంధించిన భాదతో ఇక్కడకు వచ్చాను. చాలా చక్కగా నాకు వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందించారు.

⇨ **<u>పుల్లి హైమావతి (75 సం॥) :</u>** ఈ విధంగా వైద్య సహాయ కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది, బ్రతుకుపై ఆసలు వదులుకున్న నాకు అండగా నిలబడ్డారు. చాలా క్రమశిక్షణతో పోలీసు వారు సేవలు చేయడం అభినందనీయం.

⇨ **<u>కోటేశ్వరరావు (80 సం॥) :</u>** నడవలేని స్థితిలో ఉండి పాలుపోని సమయంలో పోలీసు వారు నా వద్దకు వచ్చి వాహనాల్లో తీసుకువచ్చి వైద్యం అందించి సేవచేయడం చాలా సంతోషంగా ఉంది.

⇨ **<u>పటమటకు చెందిన కొలవెన్ను విమల (70 సం॥) :</u>** గత కొంత కాలంగా కాళ్ళనొప్పుల సమస్యలతో భాదపడుతున్నాను. ఇక్కడ ఏర్పాటు చేసిన వైద్య శిభిరంలో డాక్టర్లు చాలా బాగా చూసి, ఉచితంగా మందులను పంపిణీ చేసి, నాకు సహాయం చేశారు.

⇨ **<u>మల్లెల సుగుణ (70 సం॥) :</u>** బిడ్డలకు వివాహలు వివాహాలు చేసాము. గత కొంత కాలంగా అనారోగ్యం భాదిస్తుంది. ఈ క్రమంలో పోలీసు తీసుకుని వచ్చి ఉచితంగా వైద్యం అందించడం సంతోషంగా ఉంది.

⇨ **<u>నున్న విశ్రాంతమ్మ (70 సం॥) :</u>** ఈ మధ్య కాలంలో షుగర్, బీపీతో భాదపడుతున్నాను. పోలీసు వారి ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేస్తున్నారని తెలిసి ఇక్కడకు వచ్చాను. డాక్టర్ల పరీక్ష చేసి ఉచితంగా మందులు అందించడం సంతోషంగా ఉంది.

⇨ **<u>చింతల బాబూరావు, సెక్యూరిటీ గార్డు (60 సం॥) :</u>** కంటి సమస్యతో భాదపడుతున్నాను. పోలీసు వారు వచ్చి ఉచితంగా వైద్యం అందిస్తారని చెప్పి నన్ను స్వయంగా వాహనాల్లో తీసుకుని వచ్చి, వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో విజయవాడ నగర మేయర్ శ్రీ కోనేరు శ్రీధర్, కృష్ణాజిల్లా సీనియర్ సిటిజన్స్ ఫోరమ్ అధ్యక్షులు, మోతుకూరి వెంకటేశ్వర రావు, విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ టి.కాంతి రాణ ఐపిఎస్, లా & ఆర్డర్ డిసిపి శ్రీ డా॥గజరావు భూపాల్ ఐపిఎస్ మరియు పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---xx---